(2) A మరియు C మాత్రమే
(3) B మరియు C మాత్రమే
(4) A, B మరియు C

51. In ecology, HIPPO stands for :

(1) Habitat Destruction, Invasive Species, Pollution, Population and Over-Harvesting

(2) Herbivores, Industries, Pollution, Population, Over-Harvesting

(3) Humans, Industries, Pathogens, Parasites, Organic Wastes

(4) Habitat Destruction, Indicator Species, Pollution, Pathogens and Over-grazing

జీవావరణ శాస్త్రం (ecology) లో HIPPO అంటే :

(1) నివాస విధ్వంసం (Habitat Destruction), దాడిచేసే జాతులు (Invasive Species), కాలుష్యం (Pollution), జనాభా (Population) మరియు అధిక పంటకోత (Over-Harvesting)

(2) హెర్బివోర్స్ (Herbivores), పరిశ్రమలు (Industries), కాలుష్యం (Pollution), జనాభా (Population) మరియు అధిక పంటకోత (Over-Harvesting)

(3) మానవులు (Humans), పరిశ్రమలు (Industries), వ్యాధికారకాలు (Pathogens), పరాన్నజీవులు (Parasites), సేంద్రియ వ్యర్థాలు (Organic Wastes)

(4) నివాస విధ్వంసం (Habitat Destruction), సూచిక జాతులు (Indicator Species), కాలుష్యం (Pollution), వ్యాధికారకాలు (Pathogens) మరియు అధిక మేత మేయడం (Over-grazing)

52. Consider the following statements with regard to Black Carbon :

A. The main sources of Black Carbon (BC) are open biomass burning, residential burning of cooking and heating, and fossil fuel combustion in vehicles.

B. Burning in agricultural areas during dry seasons in developing countries results in release of considerable amount of Black Carbon each year.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

బ్లాక్ కార్బన్ కు సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. బ్లాక్ కార్బన్ (BC) యొక్క ప్రధాన వనరులు : ఓపెన్ బయోమాస్ మంటలు, ఇళ్ళలోని వంట మరియు వేడిచేయటం ద్వారా వచ్చే మంటలు మరియు వాహనాల్లో శిలాజ ఇంధన దహనం.

B. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పొడి సీజన్ లలో (dry seasons) వ్యవసాయ ప్రాంతాలలో చేసే దహనం వల్ల ప్రతి సంవత్సరం గణనీయమైన మొత్తంలో బ్లాక్ కార్బన్ (BC) విడుదల అవుతుంది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కాదు

53. According to Environmental Protection Agency (EPA), which of the following are the criteria for air pollutants ?

A. Particulate matter B. CO (Carbon monoxide)

C. N_2O (Nitrous oxide) D. Ground level Ozone

Choose the correct answer :

(1) A, B and D only (2) B, C and D only

(3) A, C and D only (4) A, B, C and D

పర్యావరణ పరిరక్షణ సంస్థ (EPA) ప్రకారము, వాయు కాలుష్య కారకాలకు క్రింది వాటిలో ఏవి ప్రమాణికం (Criteria) ?

A. కణ స్థితి కాలుష్యాలు (Particulate matter) B. CO (కార్బన్ మోనాక్సైడ్)

C. N_2O (నైట్రస్ ఆక్సైడ్) D. నేల స్థాయి ఓజోన్

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు D మాత్రమే (2) B, C మరియు D మాత్రమే

(3) A, C మరియు D మాత్రమే (4) A, B, C మరియు D

54. Arrange the environmental movements in India in chronological order :

(1) Silent Valley Movement, Chipko Movement, Appiko Movement, Narmada Bachao Movement

(2) Chipko Movement, Silent Valley Movement, Appiko Movement, Narmada Bachao Movement

(3) Appiko Movement, Narmada Bachao Movement, Chipko Movement, Silent Valley Movement

(4) Narmada Bachao Movement, Silent Valley Movement, Chipko Movement, Appiko Movement

భారత దేశంలోని పర్యావరణ ఉద్యమాలను వాటి కాల క్రమానుసారంగా అమర్చండి :

(1) సైలెంట్ వ్యాలీ ఉద్యమం, చిప్కో ఉద్యమం, అప్పికో ఉద్యమం, నర్మదా బచావో ఉద్యమం

(2) చిప్కో ఉద్యమం, సైలెంట్ వ్యాలీ ఉద్యమం, అప్పికో ఉద్యమం, నర్మదా బచావో ఉద్యమం

(3) అప్పికో ఉద్యమం, నర్మదా బచావో ఉద్యమం, చిప్కో ఉద్యమం, సైలెంట్ వ్యాలీ ఉద్యమం

(4) నర్మదా బచావో ఉద్యమం, సైలెంట్ వ్యాలీ ఉద్యమం, చిప్కో ఉద్యమం, అప్పికో ఉద్యమం

55. Two statements are marked as Assertion (A) and Reason (R).

Assertion (A) :

Stratospheric ozone depletion is a concern due to increased UV radiation reaching Earth's surface.

Reason (R) :

Chlorofluorocarbons (CFCs) release chlorine atoms in the stratosphere, which catalyses the breakdown of ozone molecules.

Choose the most appropriate option from the following :

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).

(2) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).

(3) (A) is true, but (R) is false.

(4) (A) is false, but (R) is true.

రెండు వ్యాఖ్యలను *ధృవీకరణ* (A) మరియు *కారణము* (R) గా సూచించారు :

ధృవీకరణ (A) :

స్ట్రాటోవరణములోని ఓజోన్ క్షీణత అనేది భూమి యొక్క ఉపరితలంపైకి చేరిన UV రేడియేషన్ కారణంగా ఆందోళన కలిగిస్తుంది.

కారణము (R) :

స్ట్రాటోవరణంలో క్లోరోఫ్లోరోకార్బన్ లు (CFCs) క్లోరీన్ పరమాణువులను విడుదల చేస్తాయి, అవి ఓజోన్ అణువుల విచ్ఛిన్నాన్ని ఉత్ప్రేరక పరుస్తాయి.

క్రింది వాటిలో అత్యంత తగిన ఇచ్ఛికాన్ని ఎన్నుకోండి :

(1) (A) మరియు (R) రెండూ సరియైనవి మరియు (A) యొక్క సరియైన వివరణ (R).

(2) (A) మరియు (R) రెండూ సరియైనవి కాని (A) యొక్క సరియైన వివరణ (R) కాదు.

(3) (A) సరియైనది, కాని (R) సరియైనది కాదు.

(4) (A) సరియైనది కాదు, కాని (R) సరియైనది.

56. Arrange the following Environmental Conventions and Protocols in chronological order :

A. Kyoto Protocol

B. Paris Agreement

C. Montreal Protocol

D. Stockholm Convention on Persistent Organic Pollutants

Choose the correct answer :

(1) A, B, C, D (2) C, D, B, A (3) C, A, D, B (4) A, C, B, D

క్రింది పర్యావరణ సమావేశాలు మరియు ప్రోటోకాల్ లను కాలక్రమానుసారంగా అమర్చండి :

A. క్యోటో ప్రొటోకాల్

B. పారిస్ అగ్రిమెంట్

C. మాంట్రియల్ ప్రొటోకాల్

D. నిరంతర సేంద్రీయ కాలుష్య కారకాలపై స్టాక్ హోమ్ సమావేశం

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C, D (2) C, D, B, A (3) C, A, D, B (4) A, C, B, D

57. Consider the following pairs :

	Ramsar Sites		*State*
A.	Rudrasagar Lake	:	Uttarakhand
B.	Nanda Lake	:	Goa
C.	Ansupa Lake	:	Odisha
D.	Sur Sarovar	:	Madhya Pradesh
E.	Nal Sarovar	:	Gujarat

Which of the above mentioned pairs are correctly matched ?

(1) A, D and E (2) B, C and E

(3) A, B and C (4) B, C and D

ఈ క్రింది జతలను పరిగణించుము :

	రామ్ సార్ సైట్లు		*రాష్ట్రం*
A.	రుద్రసాగర్ సరస్సు	:	ఉత్తరాఖండ్
B.	నందా సరస్సు	:	గోవా
C.	అన్సూప సరస్సు	:	ఒడిషా
D.	సూర్ సరోవర్	:	మధ్య ప్రదేశ్
E.	నల్ సరోవర్	:	గుజరాత్

పైన పేర్కొన్న ఏ జతలు సరిగ్గా సరిపోల్చబడినాయి ?

(1) A, D మరియు E (2) B, C మరియు E

(3) A, B మరియు C (4) B, C మరియు D

58. Which of the following mineral has ***not*** been identified as a critical mineral for India in 2023 by the Government of India ?

(1) Cobalt (2) Copper (3) Chromite (4) Tin

కింది వాటిలో ఏది 2023 లో భారతదేశానికి కీలకమైన ఖనిజంగా భారత ప్రభుత్వంచే గుర్తించబడలేదు ?

(1) కోబాల్ట్ (2) రాగి (3) క్రోమైట్ (4) తగరం

59. Which of the following Aluminium plants is/are correctly matched with their location ?

A.	HINDALCO	:	Renukoot
B.	BALCO	:	Korba
C.	NALCO	:	Asansol

Choose the correct answer :

(1) A only (2) A and B only

(3) B and C only (4) A, B and C

కింది వాటిలో ఏ అల్యూమినియం ప్లాంట్ (లు) వాటి స్థానంతో సరిగ్గా సరిపోతాయి ?

A. హిందాల్కో : రేనుకూట్

B. బాల్కో : కోర్బా

C. నాల్కో : అసన్ సోల్

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) A మరియు B మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

60. Consider the following statements regarding the black (regur) soils found in India :

A. Black soil is the 3rd largest soil group in India.

B. They got their parent material from Cambrian period lava.

C. They have high water retaining capacity.

D. They are deficient in Iron.

Which of the above statements are correct ?

(1) A and C only (2) A, B and C only

(3) B, C and D only (4) A, B and D only

భారత దేశంలో కనిపించే నల్ల నేలలకు (రెగుర్) సంబంధించిన క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. నల్ల నేలలు భారత దేశంలో మూడవ అతి పెద్ద నేల సమూహం.

B. అవి కేంబ్రియన్ కాలం లావా నుండి వాటి మాతృ పదార్థాన్ని పొందినాయి.

C. అవి అధిక నీటిని నిలుపుకొనే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

D. వీటిలో ఐరన్ లోపం ఉటుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) A మరియు C మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

61. Consider the following statements related to the term "Kallakkadal" :

A. The phenomenon locally referred to as "Kallakkadal" in Kerala, is where the sea surges into the land, causing inundation of coastal areas.

B. These are flash flood events that take place without any noticeable advance change in local winds.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

"కల్లక్కడల్" అనే పదానికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. ఈ దృగ్విషయాన్ని, కేరళలో స్థానికంగా "కల్లక్కడల్" అని పిలుస్తారు, ఇక్కడ సముద్రం భూమి మీదకు ప్రవేశించి తీరప్రాంతాలను ముంచెత్తుతుంది.

B. ఇవి స్థానిక పవనాలలో ఎటువంటి గమనించదగిన మార్పు లేకుండా సంభవించే మెరుపు వరద సంఘటనలు.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

62. Consider the following statements :

Assertion (A) :

The monsoon enters West Bengal and Bangladesh from the south-east instead of from the south-west direction.

Reason (R) :

The Bay of Bengal branch of monsoon wind strikes the Arakan Hills along the coast of Myanmar. These Hills deflect major portion of the above said monsoon wind branch towards the Indian Subcontinent.

Choose the correct answer :

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).

(2) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).

(3) (A) is true, but (R) is false.

(4) (A) is false, but (R) is true.

క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

ధృవీకరణ (A) :

ఋతుపవనాలు పశ్చిమ బెంగాల్ మరియు బంగ్లాదేశ్‌లోకి నైరుతి దిశ నుండి కాకుండా ఆగ్నేయ దిశ నుండి ప్రవేశిస్తాయి.

కారణం/వివరణ (R) :

బంగాళాఖాతపు ఋతుపవనాల శాఖ మయన్మార్ తీరం వెంబడి ఉన్న అరకాన్ కొండలను తాకుతుంది. ఈ కొండలు పైన చెప్పబడిన ఋతుపవనాల శాఖలోని ఎక్కువ భాగాన్ని భారత ఉపఖండం వైపు మళ్ళిస్తాయి .

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) (A) మరియు (R) రెండూ నిజం మరియు (R) అనేది (A) యొక్క సరైన వివరణ.

(2) (A) మరియు (R) రెండూ నిజం, కానీ (R) అనేది (A) యొక్క సరైన వివరణ కాదు.

(3) (A) నిజం, కానీ (R) తప్పు.

(4) (A) తప్పు, కానీ (R) నిజం.

63. Consider the following statements in relation to Tropic of Cancer and Tropic of Capricorn :

A. In India, Tropic of Cancer passes through the States of Rajasthan, Gujarat, Madhya Pradesh, Chhattisgarh, Jharkhand, West Bengal, Tripura and Mizoram.

B. The Tropic of Capricorn passes through the country Bolivia.

C. The city Rio de Janeiro is one of the closest cities to the Tropic of Capricorn.

Which of the above statements are correct ?

(1) A and B only (2) A and C only

(3) B and C only (4) A, B and C

కర్కాటక రేఖ మరియు మకర రేఖలకు సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. భారతదేశంలో కర్కాటక రేఖ రాజస్థాన్, గుజరాత్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్ ఘర్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, త్రిపుర మరియు మిజోరాం రాష్ట్రాల గుండా వెళుతుంది.

B. మకర రేఖ బోలివియా దేశం గుండా వెళుతుంది.

C. రియో డి జనేయిరో నగరము మకర రేఖకు అత్యంత దగ్గరగా వున్న నగరాలలో ఒకటి.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) A మరియు B మాత్రమే (2) A మరియు C మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

64. Consider the following statements :

A. Bankura, which is in West Bengal, has a prominent silk textile industry.

B. Dewar, which is in Himachal Pradesh, has a prominent woollen textile industry.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. పశ్చిమ బెంగాల్ లోని బంకురాలో ప్రముఖ పట్టు వస్త్ర పరిశ్రమ ఉంది.

B. హిమాచల్ ప్రదేశ్ లోని దేవార్ లో ప్రముఖ ఉన్ని వస్త్ర పరిశ్రమ ఉంది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

65. Consider the following pairs :

Conflict Region		*Countries Involved*
A. Lachin Corridor	:	Armenia-Azerbaijan
B. Ilemi Triangle	:	South Sudan-Ethiopia
C. Essequibo	:	Venezuela-Guyana
D. Halayeb Triangle	:	Egypt-Libya

Which of the above given pairs are correctly matched ?

(1) A and B (2) A and C (3) B and C (4) B and D

క్రింది జతలను పరిగణించుము :

సంఘర్షణ ప్రాంతం		*ప్రమేయమున్న దేశాలు*
A. లచిన్ కారిడార్	:	ఆర్మీనియా-అజర్ బైజాన్
B. ఇలేమి ట్రయాంగిల్	:	దక్షిణ సూడాన్-ఇతియోపియా
C. ఎస్సెక్విబో	:	వెనిజులా-గయానా
D. హలయెబ్ ట్రయాంగిల్	:	ఈజిప్టు-లిబియా

పైన పేర్కొన్న ఏ జతలు సరిగ్గా సరిపోల్చబడినాయి ?

(1) A మరియు B (2) A మరియు C (3) B మరియు C (4) B మరియు D

66. Which of the following is the world's biggest Permafrost Crater that is thawing due to global climate change ?

(1) Batagaika Crater (2) Sherman Crater

(3) Karaha Crater (4) Vredefort Crater

భూగోళ శీతోష్ణస్థితి మార్పు కారణంగా కరిగిపోతున్న ప్రపంచంలోని అతి పెద్ద శాశ్వత మంచు జ్వాలా బిలం (Permafrost Crater) క్రింది వాటిలో ఏది ?

(1) బటగైకా క్రేటర్ (2) శెర్మాన్ క్రేటర్

(3) కరాహా క్రేటర్ (4) వ్రేడిఫోర్ట్ క్రేటర్

67. Consider the following statements as per Telangana Socio Economic Outlook 2023 :

A. Telangana produced about 8% of the total rice produced in India according to the estimates for 2020 – 21.

B. The total area under paddy in 2015 – 16 was 25 lakh acres. By 2021 – 22, the area under paddy increased to 97 lakh acres.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2023 ప్రకారం కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. 2020 – 21 అంచనా ప్రకారం భారతదేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం బియ్యంలో తెలంగాణ రాష్ట్రం దాదాపు 8 శాతం (%) ఉత్పత్తి చేస్తుంది.

B. 2015 – 16 లో వరిసాగు విస్తీర్ణం మొత్తం 25 లక్షల ఎకరాలు. కాగా 2021 – 22 నాటికి వరిసాగు విస్తీర్ణం 97 లక్షల ఎకరాలకు పెరిగింది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

68. Consider the following statements about rainfall in Telangana State :

A. South-West monsoon rainfall accounts for about 80% annual precipitation.

B. South-West monsoon arrives during June and lasts until September.

C. Tropical cyclones form in the Bay of Bengal, which, along with the North-East monsoons bring rains to South Telangana.

Which of the above statements are correct ?

(1) A and B only (2) A and C only

(3) B and C only (4) A, B and C

తెలంగాణ రాష్ట్ర వర్షపాతం గురించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి :

A. నైరుతి ఋతుపవనాల వర్షపాతం, వార్షిక అవపాతంలో దాదాపు 80% శాతం వరకు ఉంటుంది.

B. నైరుతి ఋతుపవనాలు జూన్ నెల లో ప్రారంభమై సెప్టెంబర్ వరకు వుంటాయి.

C. బంగాళాఖాతంలో ఏర్పడే ఉష్ణమండల తుఫానులు, ఈశాన్య ఋతుపవనాలతో పాటు దక్షిణ తెలంగాణకు వర్షాలు తెస్తాయి.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) A మరియు B మాత్రమే (2) A మరియు C మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

69. Consider the following pairs :

Particularly Vulnerable Tribal Group (PVTG)		*State*
A. Asur	:	Tamil Nadu
B. Gutob Gadaba	:	Andhra Pradesh
C. Kolam	:	Maharashtra
D. Riang	:	Manipur

Which of the above mentioned pairs are correctly matched ?

(1) B and C (2) B and D (3) A and C (4) A and D

కింది జతలను పరిగణించండి :

ప్రత్యేక బలహీన గిరిజన సమూహం (PVTG)		*రాష్ట్రం*
A. అసుర్	:	తమిళనాడు
B. గుటోబ్ గడాబా	:	ఆంధ్ర ప్రదేశ్
C. కోలం	:	మహారాష్ట్ర
D. రియాంగ్	:	మణిపూర్

పైన పేర్కొన్న ఏ జతలు సరిగ్గా జతపరచబడినాయి ?

(1) B మరియు C (2) B మరియు D (3) A మరియు C (4) A మరియు D

70. Consider the following statements as per the Ministry of New and Renewable Energy, Government of India (Annual Report 2022 – 23) :

A. Rajasthan has the largest cumulative solar power installed capacity in the country as of December 2022.

B. Telangana has the 5th largest cumulative solar power installed capacity in the country as of December 2022.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

భారత ప్రభుత్వం యొక్క నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (వార్షిక నివేదిక 2022 – 23) ప్రకారం క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. డిసెంబర్ 2022 నాటికి రాజస్థాన్ రాష్ట్రం దేశంలో అతి పెద్ద సంచిత సౌరశక్తి వ్యవస్థాపన సామర్థ్యాన్ని కలిగి ఉంది.

B. డిసెంబర్ 2022 నాటికి తెలంగాణ రాష్ట్రం దేశంలో 5వ అతి పెద్ద సంచిత సౌరశక్తి వ్యవస్థాపన సామర్థ్యాన్ని కలిగి ఉంది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరియైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

71. Following are the names of places/locations which were mentioned in the news during the 2020 – 2021 India-China standoff along LAC (Line of Actual Control) :

Arrange the below places in sequential order from North to South :

A. Galwan Valley B. Hot Springs

C. Depsang Plains D. Pangong Tso North Bank

Choose the correct answer :

(1) A, D, B, C (2) C, A, B, D (3) C, B, A, D (4) A, C, D, B

భారత-చైనా సరిహద్దులోని వాస్తవ నియంత్రణ రేఖ (LAC) వెంబడి ఏర్పడ్డ ప్రతిష్టంభన సమయంలో, 2020 – 2021 లో ప్రసార మాధ్యమాల్లో ప్రస్తావించబడిన ప్రాంతాల/స్థలాల పేర్లు కింద ఇవ్వబడ్డాయి.

కింది స్థలాలను ఉత్తరం నుండి దక్షిణానికి వరుస క్రమంలో అమర్చండి :

A. గల్వాన్ లోయ B. హాట్ స్ప్రింగ్స్

C. దెప్సాంగ్ మైదానాలు D. పాన్ గాంగ్ సో నార్త్ బ్యాంక్

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, D, B, C (2) C, A, B, D (3) C, B, A, D (4) A, C, D, B

72. Arrange the following islands of Japan in sequential order from North to South direction :

A. Shikoku B. Hokkaido C. Kyushu D. Honshu

Choose the correct answer :

(1) A, C, B, D (2) B, D, A, C (3) D, A, C, B (4) C, B, D, A

జపాన్ లోని క్రింది దీవులను ఉత్తరం నుండి దక్షిణ దిక్కునకు వరుస క్రమంలో అమర్చండి :

A. షికోకు B. హొక్కాయిడో C. క్యుషు D. హోన్షు

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, C, B, D (2) B, D, A, C (3) D, A, C, B (4) C, B, D, A

73. Consider the following statements :

A. In India the first Jute factory was established at Rishra.

B. Jute industry is mainly a raw material based industry.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. భారత దేశంలో, మొదటి జనపనార పరిశ్రమ కటక్‌లోని రిష్రాలో స్థాపించబడినది.

B. జనపనార పరిశ్రమ ప్రధానంగా ముడిసరుకు ఆధారిత పరిశ్రమ.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరియైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

74. Consider the following statements related to Road Transportation (2021 – 22) in Telangana State as per the Telangana Socio Economic Outlook – 2023 :

A. Telangana has a total road density of 97·49 km for 100 sq. km.

B. Among the districts, Hyderabad has the highest road density followed by Medchal-Malkajgiri and Ranga Reddy districts.

C. The total road network in the state including National Highways is 1,04,277 km.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B and C only

(3) A and B only (4) A and C only

తెలంగాణ సామాజిక ఆర్థిక అవుట్‌లుక్ – 2023 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో రహదారుల రవాణా (2021 – 22) కి సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. తెలంగాణాలో ప్రతి 100 చ. కి. మీటర్లకు మొత్తం 97·49 కి.మీ. రహదారుల సాంద్రత ఉంది.

B. జిల్లాల వారీగా హైద్రాబాద్ అత్యధిక రోడ్డు సాంద్రత కలిగి ఉంది. తర్వాత వరుసగా మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలు ఉన్నాయి.

C. రాష్ట్రంలో మొత్తం రోడ్డు నెట్‌వర్క్ జాతీయ రహదారులతో కలిపి 1,04,277 కి.మీ. గా ఉంది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరియైనది/వి ?

(1) A మాత్రమే (2) B మరియు C మాత్రమే

(3) A మరియు B మాత్రమే (4) A మరియు C మాత్రమే

75. Consider the following statements about Isotherms showing horizontal distribution of World temperature :

A. Isotherms run in an East-West direction and are generally parallel to the latitudes.

B. Generally, isotherms are straight but they bend at the junction of continents and oceans due to differential heating and cooling of land and water.

C. Isotherms are more regular in the Northern hemisphere than in the Southern hemisphere.

Which of the above statements are correct ?

(1) A and B only (2) B and C only

(3) A and C only (4) A, B and C

ప్రపంచ ఉష్ణోగ్రత యొక్క క్షితిజ సమాంతర విస్తరణను చూపే సమోష్ణ రేఖల (Isotherms) గురించి కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. సమోష్ణ రేఖలు తూర్పు-పడమర దిశలో ఉంటాయి మరియు సాధారణంగా అక్షాంశాలకు సమాంతరంగా విస్తరించి ఉంటాయి.

B. సాధారణంగా, సమోష్ణ రేఖలు వంకర లేకుండా (straight) ఉంటాయి, కానీ భూమి మరియు నీటి యొక్క వేడి మరియు శీతలీకరణ ప్రక్రియలో వ్యత్యాసాల కారణంగా అవి (isotherms) ఖండాలు మరియు మహాసముద్రాలు కలిసే ప్రాంతాలలో వంగి ఉంటాయి.

C. సమోష్ణ రేఖలు దక్షిణార్ధ గోళంలో కంటే ఉత్తరార్ధ గోళంలో మరింత క్రమబద్ధంగా ఉంటాయి.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) A మరియు B మాత్రమే (2) B మరియు C మాత్రమే

(3) A మరియు C మాత్రమే (4) A, B మరియు C

76. Consider the following statements :

A. East Australian current is a warm ocean current located in the Pacific Ocean.

B. West Australian current is a cold ocean current of the Indian Ocean.

Which of the above statements is/are correct ?

(1) Only A (2) Only B

(3) Both A and B (4) Neither A nor B

కింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. ఈస్ట్ ఆస్ట్రేలియన్ సముద్ర ప్రవాహం అనేది పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న కవోష్ణ సముద్ర ప్రవాహం.

B. వెస్ట్ ఆస్ట్రేలియన్ సముద్ర ప్రవాహం అనేది హిందూ మహాసముద్రంలో ఉన్న శీతల సముద్ర ప్రవాహం.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరియైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

77. Which of the following pairs is ***not*** correctly matched ?

(1) Kunwar Singh : Led the revolt in Bihar

(2) Hazrat Mahal : Led the revolt in Lucknow

(3) Rani Lakshmibai : Fought against the British with Tantia Tope

(4) Azimullah : Led the revolt in Murshidabad

క్రింది జతలలో ఏది సరైన జత ***కాదు*** ?

(1) కున్వర్ సింగ్ : బీహార్ లో తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు

(2) హజరత్ మహల్ : లక్నోలో తిరుగుబాటుకు నాయకత్వం వహించింది

(3) రాణి లక్ష్మీబాయి : తాంతియ తోపేతో కలిసి బ్రిటిషు వారికి వ్యతిరేకంగా పోరాటం చేసింది

(4) అజీముల్లా : ముర్షీదాబాద్ లో తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు

78. Consider the following statements :

A. The Government of India Act, 1919 provided for simultaneous Indian Civil Service Examination to be held in India.

B. The first such examination was held in Allahabad in 1922.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

కింది ప్రతిపాదనలను పరిగణించండి :

A. ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షను ఏకకాలంలో భారతదేశంలో నిర్వహించేటందుకు 1919 భారత ప్రభుత్వ చట్టం దోహదం చేసింది.

B. ఆ పరీక్షను మొదటి సారిగా 1922 లో అలహాబాద్ లో నిర్వహించారు.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

79. Consider the following statements about social reformer Bal Gangadhar Shastri Jambhekar :

A. He started the first Anglo-Maratha newspaper – 'Durpun' and the first Marathi monthly magazine – 'Digdurshun'.

B. He is also famous as the 'Father of Marathi Journalism'.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

సంఘ సంస్కర్త బాల గంగాధర్ శాస్త్రి జంభేకర్ కు సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. ఈయన మొట్టమొదటి ఆంగ్లో-మరాఠి వార్త పత్రికను – 'దర్పణ్' మరియు 'దిగ్‌దర్షణ్' అను మొట్టమొదటి మరాఠి మాస పత్రికను ప్రారంభించెను.

B. ఈయన 'మరాఠి జర్నలిజానికి పితామహుడు'గా పేరుగాంచాడు.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

80. Who among the following was the Constitutional Advisor to the Constituent Assembly of India ?

(1) Alladi Krishnaswamy Aiyyar (2) B.N. Rau

(3) K.M. Munshi (4) S.M. Mukherjee

భారతదేశ రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహాదారుడు ఈ క్రింది వారిలో ఎవరు ?

(1) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ (2) బి.ఎన్. రావ్

(3) కె.ఎమ్. మున్షి (4) ఎస్.ఎన్. ముఖర్జీ

81. Which of the following statements is ***incorrect*** ?

(1) Thai Pusam festival is observed every year in Tamil Nadu.

(2) Rongali Bihu marks the harvest festival in Uttarakhand.

(3) Sarhul is a harvest festival celebrated in Jharkhand and Bihar.

(4) Moatsu festival is celebrated in Nagaland which marks the farming season.

క్రింది ప్రతిపాదనలలో ఏది సరైనది ***కాదు*** ?

(1) థాయ్ పూసం పండుగను తమిళనాడులో ప్రతి సంవత్సరం జరుపుకుంటారు.

(2) రొంగలి బిహు ఉత్తరాఖండ్ లో పంటల పండగ.

(3) సార్హుల్ అనేది ఝార్ఖండ్ మరియు బీహార్ లలో జరుపుకునే పంటల పండుగ.

(4) మొట్సు పండుగను నాగాలాండ్ లో వ్యవసాయ కాలం (సీజన్) ప్రారంభ పండుగగా జరుపుకుంటారు.

82. Which among the following statements are correct ?

A. Gwalior Gharana is known for Dhrupad and Khayal music.

B. Kashi Gharana is known for Tappa form of classical Hindustani music.

C. Lucknow Gharana is known for Khayal music.

D. Indore Gharana is known for Khayal music.

Choose the correct answer :

(1) A, B, C and D (2) A, C and D (3) A, B and D (4) B, C and D

ఈ క్రింది ప్రతిపాదనలలో ఏవి సరైనవి ?

A. ద్రుపద్ మరియు ఖెయాల్ సంగీతానికి గ్వాలియర్ ఘరాన ప్రసిద్ధిచెందింది.

B. టప్పా రీతి హిందూస్థానీ సంగీత సాంప్రదాయమునకు కాశీ ఘరాన ప్రసిద్ధి చెందింది.

C. ఖెయాల్ సంగీతానికి లక్నో ఘరాన ప్రసిద్ధి చెందింది.

D. ఇండోర్ ఘరాన ఖెయాల్ సంగీతానికి ప్రసిద్ధి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B, C మరియు D (2) A, C మరియు D (3) A, B మరియు D (4) B, C మరియు D

83. Which of the following pairs are ***not*** correctly related to each other ?

A. Bharatanatyam : Carnatic Music

B. Sattriya : Ankiya Naat

C. Mohiniyattam : Kutiyattam

D. Kuchipudi : Kumil

Choose the answer :

(1) A and D (2) A and B (3) B and C (4) C and D

క్రింది వాటిలో ఏ జతలు ఒక దానికొకటి సరిగ్గా సంబంధం కలిగి **లేవు** ?

A. భరతనాట్యం : కర్ణాటిక్ సంగీతం

B. సత్రియా : అంకియ నాట్

C. మోహినియాట్టం : కుటియాట్టం

D. కుచిపూడి : కుమిల్

సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు D (2) A మరియు B (3) B మరియు C (4) C మరియు D

84. Arrange the following Satyagrahas chronologically as per the year of launching :

A. Munshigunj Kali Temple Satyagraha

B. Vaikom Satyagraha

C. Nasik Kalaram Temple Satyagraha

D. Guruvayur Temple Satyagraha

Choose the correct answer :

(1) A, B, C, D (2) B, A, D, C (3) C, D, A, B (4) B, A, C, D

ఈ క్రింది సత్యాగ్రహములను అవి ప్రారంభించబడిన సంవత్సరము ప్రాతిపదికగా అమర్చుము :

A. మున్షిగంజ్ కాళి దేవాలయ సత్యాగ్రహము

B. వైకమ్ సత్యాగ్రహము

C. నాసిక్ కాలారామ్ దేవాలయ సత్యాగ్రహము

D. గురువయూర్ దేవాలయ సత్యాగ్రహము

సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B, C, D (2) B, A, D, C (3) C, D, A, B (4) B, A, C, D

85. Which of the following statements is/are true ?

A. The Deccani culture created by Qutub Shahis was an amalgamation of cultures of native Deccan, North Indian, Turkistan, Arabic and Persia.

B. The Qutub Shahi court consisted of foreign immigrants known as Habshis.

Choose the correct answer :

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

క్రింది వ్యాఖ్యలలో ఏది / ఏవి సరియైనవి ?

A. కుతుబ్‌షాహీలు సృష్టించిన దక్కని సంస్కృతి స్థానిక దక్కనుతో బాటు, ఉత్తర భారతదేశము, తుర్కిస్థాన్, అరేబియా మరియు పర్షియా సంస్కృతుల మేలి కలయిక.

B. విదేశాల నుండి వచ్చి కుతుబ్‌షాహీల ఆస్థానం లో స్థిరపడిన వారిని హబషిస్ అనేవారు.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

86. Which community was engaged in making slivers of cotton ready for spinning ?

(1) Netakani (2) Devangula

(3) Kunche Erukula (4) Doodekula

ఈ క్రింది వారిలో ఏ వర్గం వారు దారం వడకడానికి ప్రత్తిని ఏకులుగా చేసి సిద్ధం చేస్తారు ?

(1) నేతకాని (2) దేవాంగుల

(3) కుంచె ఎరుకుల (4) దూదేకుల

87. Which of the following texts provides the earliest reference to veedhi natakas ?

(1) Basava Purana (2) Nrittaratnavali

(3) Ranganatha Ramayanam (4) Panditaradhya Charitra

ఈ క్రింది గ్రంథములలో ఏది వీధి నాటకాల గురించి తొలి ప్రస్తావన కావించింది ?

(1) బసవ పురాణం (2) నృత్యరత్నావళి

(3) రంగనాథ రామాయణం (4) పండితారాధ్య చరిత్ర

88. Consider the following statements :

A. Perini is one of the dance forms classified under marga nritta/nritya.

B. It was performed during religious rituals.

C. It was developed by the lenkas and nayakas possessing martial skills.

D. Vira Saiva followers spread this dance form at Palampet, Hanumakonda and Warangal.

Which of the above statements are correct ?

(1) B and D only (2) A, B and C only

(3) B, C and D only (4) A, B and D only

ఈ క్రింది ప్రతిపాదనలను పరిగణించుము :

A. పేరిణి నృత్యం మార్గ నృత్యరీతిలో ఒక భాగము.

B. ఈ నృత్యమును మతపరమైన ఆచారాలలో ప్రదర్శించేవారు.

C. ఈ నృత్యరీతిని యుద్ధనైపుణ్యం గల లెంకలు మరియు నాయకులు అభివృద్ధి గావించిరి.

D. ఈ నృత్యరీతిని వీర శైవ అనుచరులు పాలంపేట, హనుమకొండ మరియు వరంగల్ లో వ్యాపింపచేసారు.

పైన వివరించిన ప్రతిపాదనలలో ఏవి సరైనవి ?

(1) B మరియు D మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

89. Match the following temples with the places where they are located :

Temple		*Place*
A. Nagaresvara Temple	I.	Nandikandi
B. Erakesvara Temple	II.	Vemulavada
C. Rameshvara Temple	III.	Gangapuram
D. Chennakesava Swami Temple	IV.	Pillalamarri

Choose the correct answer :

(1) A-I; B-II; C-III; D-IV
(2) A-II; B-IV; C-I; D-III
(3) A-III; B-I; C-IV; D-II
(4) A-IV; B-III; C-II; D-I

క్రింది దేవాలయాలను అవి ఉన్న ప్రాంతాలతో జతపరుచుము :

దేవాలయం		*ప్రాంతం*
A. నగరీశ్వర దేవాలయం	I.	నందికంది
B. ఎరకేశ్వర దేవాలయం	II.	వేములవాడ
C. రామేశ్వర దేవాలయం	III.	గంగాపురం
D. చెన్నకేశవ స్వామి దేవాలయం	IV.	పిల్లలమర్రి

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-I; B-II; C-III; D-IV
(2) A-II; B-IV; C-I; D-III
(3) A-III; B-I; C-IV; D-II
(4) A-IV; B-III; C-II; D-I

90. Chronologically arrange the following palaces according to the year of beginning of their construction :

A. Malwala Palace
B. Hill Fort Palace
C. Falaknuma Palace
D. Asmangarh Palace
E. Paigah Palace

Choose the correct answer :

(1) A, C, D, E, B
(2) B, C, D, A, E
(3) C, A, B, E, D
(4) D, B, C, E, A

క్రింది రాజ భవనాలను వాటి నిర్మాణ ప్రారంభ సంవత్సరము అనుసరించి కాలక్రమానుసారంగా అమర్చండి :

A. మల్వాల ప్యాలెస్
B. హిల్ ఫోర్ట్ ప్యాలెస్
C. ఫలక్ నుమా ప్యాలెస్
D. అస్మాన్ ఘర్ ప్యాలెస్
E. పైగా ప్యాలెస్

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, C, D, E, B
(2) B, C, D, A, E
(3) C, A, B, E, D
(4) D, B, C, E, A

91. Bhaskara Ramayanam was a composite work written by five authors. Identify them.

(1) Mallikarjuna Bhatta, Maraya, Bhaskara, Hulakki Bhaskara and Ayyalarya
(2) Mallikarjuna Bhatta, Kumara Rudradeva, Bhaskara, Hulakki Bhaskara and Ayyalarya
(3) Bhaskara, Hulakki Bhaskara, Maraya, Ranganatha and Buddharaju
(4) Hulakki Bhaskara, Buddharaju, Maraya, Manchana and Ketana

భాస్కర రామాయణం, ఒక మిశ్రమ గ్రంథం అది ఐదుగురు రచయితలచే వ్రాయబడింది. వారిని గుర్తించండి.

(1) మల్లికార్జున భట్ట, మారయ, భాస్కర, హులక్కి భాస్కర మరియు అయ్యలార్య
(2) మల్లికార్జున భట్ట, కుమార రుద్రదేవ, భాస్కర, హులక్కి భాస్కర మరియు అయ్యలార్య
(3) భాస్కర, హులక్కి భాస్కర, మారయ, రంగనాథుడు మరియు బుద్ధరాజు
(4) హులక్కి భాస్కర, బుద్ధరాజు, మారయ, మంచన మరియు కేతన

92. Consider the following statements :

A. A fine Qutbshahi painting found in *Diwan-i-Hafiz* belongs to Abul Hasan Tana Shah.

B. This book contains 15 pages of miniature paintings illustrating the portraits of Muhammad Shah.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. అబుల్ హసన్ తానా షా కు చెందిన *దివాన్-ఇ-హఫీజ్* గ్రంథమందు కుతుబ్ షాహిల అపురూపమయిన చిత్రం కలదు.

B. ఈ గ్రంథమందు 15 పేజీలు మహమ్మద్ షా సుల్తానుకు సంబంధించిన లఘు చిత్రాలు పొందుపరుచబడినాయి.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

93. Match the following stages of value chains with the actions proposed in the Grassroots Innovation Framework of Telangana 2020–2025 :

	Stages		*Action*
A.	First	I.	Helping the identified innovators to develop their prototype further for the proof of concept
B.	Second	II.	Reaching out to the rural citizenry
C.	Third	III.	Scale-up Fund to help grow grassroot innovations into micro and small scale industries
D.	Fourth	IV.	To scout for existing Grassroot Innovators and facilitate the creation of new Grassroot Innovators

Choose the correct answer :

(1) A-III; B-IV; C-I; D-II (2) A-II; B-IV; C-I; D-III

(3) A-IV; B-I; C-II; D-III (4) A-II; B-III; C-IV; D-I

తెలంగాణ గ్రాస్ రూట్స్ ఆవిష్కరణ ఫ్రేమ్ వర్క్ 2020–2025 లోని విలువ గొలుసుల దశలను ప్రతిపాదించిన చర్యలతో జతపరచుము :

	దశలు		*చర్య*
A.	మొదటిది	I.	భావనల నిరూపణ కొరకు గుర్తింపబడిన ఆవిష్కర్తలు అభివృద్ధి చేసిన నమూనాలకు మరింత సహాయం చేయడం
B.	రెండవది	II.	గ్రామీణ పౌరులను చేరుకోవడం
C.	మూడవది	III.	గ్రాస్ రూట్స్ ఆవిష్కరణలను సూక్ష్మ మరియు చిన్నతరహా పరిశ్రమలుగా రూపొందుటకు అదనపు నిధులను సమకూర్చడం
D.	నాలుగవది	IV.	ఇప్పటికే ఉన్న గ్రాస్ రూట్స్ ఆవిష్కర్తలను అన్వేషించడం మరియు నూతన గ్రాస్‌రూట్స్ ఆవిష్కర్తల సృష్టిని సులభతరం చేయడం

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-III; B-IV; C-I; D-II (2) A-II; B-IV; C-I; D-III

(3) A-IV; B-I; C-II; D-III (4) A-II; B-III; C-IV; D-I

94. Which of the following policies of Telangana aims at making Hyderabad the most favoured destination for investment in animation, visual effects, gaming and comics sector ?

(1) Telangana's Artificial Intelligence Framework, 2020

(2) Electronics Policy, 2016

(3) IMAGE Policy, 2016

(4) Innovation Policy, 2016

క్రింది వాటిలో యానిమేషన్, దృశ్యమాన ప్రభావాలు, గేమింగ్ మరియు కామిక్స్ రంగాలలో హైదరాబాద్ నగరాన్ని అత్యంత అనుకూల గమ్యస్థానంగా రూపొందించడానికి ఉద్దేశించిన తెలంగాణ విధానం ఏది ?

(1) తెలంగాణ కృత్రిమ మేధో ఫ్రేమ్‌వర్క్ , 2020

(2) ఎలక్ట్రానిక్స్ విధానం, 2016

(3) ఇమేజ్ (IMAGE) విధానం, 2016

(4) ఆవిష్కరణ విధానం, 2016

95. Match the following relating to the universities in Telangana :

University		*Named After*
A. Agriculture university	I.	P.V. Narasimha Rao
B. Health university	II.	Konda Laxman
C. Horticulture university	III.	Kaloji Narayan Rao
	IV.	Prof. Jayashankar

Choose the correct answer :

(1) A-IV; B-II; C-I
(2) A-I; B-III; C-IV
(3) A-III; B-IV; C-II
(4) A-IV; B-III; C-II

తెలంగాణలోని యూనివర్సిటీలకు సంబంధించి కింది వాటిని జతపరుచుము :

యూనివర్సిటీ		*ఎవరి పేరుతో*
A. వ్యవసాయ విశ్వవిద్యాలయం	I.	పి. వి. నరసింహా రావ్
B. ఆరోగ్య విశ్వవిద్యాలయం	II.	కొండ లక్ష్మణ్
C. ఉద్యానవన విశ్వవిద్యాలయం	III.	కాళోజి నారాయణ రావ్
	IV.	ఆచార్య జయశంకర్

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-IV; B-II; C-I
(2) A-I; B-III; C-IV
(3) A-III; B-IV; C-II
(4) A-IV; B-III; C-II

96. 'Minimum Inspection and Maximum Facilitation' is the objective of the following policy of the Government of Telangana :

(1) E-waste Management Policy, 2017
(2) Telangana State Pollution Control Policy
(3) Industrial Policy Framework, 2014
(4) Telangana State Higher Education Policy

కింది వాటిలో 'కనిష్ఠ తనిఖి, గరిష్ఠ సౌలభ్యత' లక్ష్యంగా కలిగిన తెలంగాణ ప్రభుత్వ విధానం ఏది ?

(1) E-వ్యర్థ నిర్వాహణ విధానం, 2017
(2) తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ విధానం
(3) పారిశ్రామిక విధాన ఫ్రేంవర్క్, 2014
(4) తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా విధానం

97. Match the following Labour Codes formulated by Government of India with the Number of Laws amalgamated in it :

Labour Code		*Number of Laws*
A. The Code on Wages, 2019	I.	3
B. The Industrial Relations Code, 2020	II.	4
C. The Code on Social Security, 2020	III.	13
D. Occupational Safety, Health and Working Conditions Code, 2020	IV.	9
	V.	8

Choose the correct answer :

(1) A-I; B-II; C-IV; D-III
(2) A-IV; B-III; C-II; D-V
(3) A-II; B-I; C-IV; D-III
(4) A-II; B-I; C-III; D-IV

భారత ప్రభుత్వం రూపొందించిన క్రింది లేబర్ కోడ్ లను వాటిలో విలీనం చేసిన చట్టాల సంఖ్యతో జతపర్చుము :

లేబర్ కోడ్		*చట్టాల సంఖ్య*
A. ది కోడ్ ఆన్ వేజెస్, 2019	I.	3
B. ది ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020	II.	4
C. ది కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటి, 2020	III.	13
D. ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ మరియు వర్కింగ్ కండీషన్స్ కోడ్, 2020	IV.	9
	V.	8

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-I; B-II; C-IV; D-III
(2) A-IV; B-III; C-II; D-V
(3) A-II; B-I; C-IV; D-III
(4) A- II; B-I; C-III; D-IV

98. Arrange the following Policy Initiatives in India in chronological order based on their year of launching :

A. Rajiv Awas Yojana
B. Indira Awas Yojana
C. Pradhan Mantri Awas Yojana – Housing for All
D. National Slum Development Programme

Choose the correct answer :

(1) C, A, D, B (2) D, B, C, A (3) D, B, A, C (4) B, D, A, C

భారదేశంలో క్రింది విధానపరమైన చర్యలను వాటిని ప్రారంభించిన సంవత్సరం ఆధారంగా కాలక్రమానుసారం అమర్చుము :

A. రాజీవ్ ఆవాస్ యోజన
B. ఇందిర ఆవాస్ యోజన
C. ప్రధానమంత్రి ఆవాస్ యోజన – హౌసింగ్ ఫర్ ఆల్
D. జాతీయ మురికివాడల (Slum) అభివృద్ధి పథకం

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) C, A, D, B (2) D, B, C, A (3) D, B, A, C (4) B, D, A, C

99. Arrange the following Committees/Commissions for Scheduled Tribes in the chronological order based on the year of their formation :

A. Dhebar Commission
B. S.C. Dube Committee
C. Bhuria Committee
D. Verrier Elwin Committee

Choose the correct answer :

(1) B, D, C, A (2) D, A, C, B (3) A, B, D, C (4) D, A, B, C

షెడ్యూల్డ్ తెగల కొరకు ఏర్పాటు చేసిన క్రింది కమిటీలు/కమీషన్ లను వాటిని ఏర్పాటు చేసిన సంవత్సరం ఆధారంగా కాలక్రమానుసారం అమర్చుము :

A. ధేబర్ కమీషన్
B. ఎస్.సి. దుబే కమిటీ
C. భూరియా కమిటీ
D. వెరియర్ ఎల్విన్ కమిటీ

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, D, C, A (2) D, A, C, B (3) A, B, D, C (4) D, A, B, C

100. Which of the following statements are correct in relation to NITI Aayog's claims in its discussion paper 'Multidimensional Poverty in India (MPI) since 2005 – 06' ?

A. Approximately 25 crore Indians escaped Multidimensional Poverty between 2013 – 14 and 2022 – 23.
B. It claims that based on the interpolation of the MPI estimates between 2005 – 06 and 2015 – 16, the head count ratio for the year 2013 – 14 was calculated as 29·17%.
C. Gujarat recorded the largest decline in the number of Multidimensional Poverty Index (MPI) Poor between 2013 – 14 and 2022 – 23.

Choose the correct answer :

(1) A and B only (2) B and C only
(3) A and C only (4) A, B and C

నీతి ఆయోగ్ తన చర్చా పత్రం '2005 – 06 నుండి భారత దేశంలోని బహుముఖ పేదరికం' (MPI) లో పేర్కొన్న క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. 2013 – 14 నుండి 2022 – 23 మధ్య కాలంలో దాదాపు 25 కోట్ల భారతీయులు బహుముఖ పేదరికం నుండి బయటపడ్డారు.
B. 2005 – 06 మరియు 2015 – 16 మధ్య MPI అంచనాల ఇంటర్‌పోలేషన్ ఆధారంగా 2013 – 14 సంవత్సరానికి తల లెక్కింపు నిష్పత్తి 29·17% గా లెక్కించబడిందని పేర్కొంది.
C. 2013 – 14 నుండి 2022 – 23 మధ్య కాలంలో బహుముఖ పేదరిక సూచిక (MPI) పేదల సంఖ్యలో అత్యధిక క్షీణత గుజరాత్ లో నమోదైంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు B మాత్రమే (2) B మరియు C మాత్రమే
(3) A మరియు C మాత్రమే (4) A, B మరియు C

101. Which of the following statements are correct in relation to 'The Maintenance and Welfare of Parents and Senior Citizens Act, 2007' ?

A. Maintenance of parents/senior citizens by children/relatives is made obligatory and justiciable through tribunals.

B. As per the Act, senior citizen means any person being a citizen of India who has attained the age of 60 years or above.

C. As per the Act, the State Government shall designate the District Collector as maintenance officer.

Choose the correct answer :

(1) A, B and C
(2) A and C only
(3) A and B only
(4) B and C only

'తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్స్ నిర్వహణ మరియు సంక్షేమం చట్టం, 2007' నకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. తల్లిదండ్రులు/సీనియర్ సిటిజన్స్ యొక్క నిర్వహణ బాధ్యత పిల్లలు/బంధువుల విధి అని ట్రిబ్యునల్స్ ద్వారా న్యాయబద్ధం చేయబడింది.

B. ఈ చట్టం ప్రకారం, సీనియర్ సిటిజన్ అంటే 60 సంవత్సరాలు లేదా ఆ పైబడిన వయస్సు కలిగిన భారత పౌరుడైన వ్యక్తి.

C. ఈ చట్టం ప్రకారం రాష్ట్రప్రభుత్వం మెయింటినెన్స్ ఆఫీసర్ గా జిల్లా కలెక్టరును నియమిస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B మరియు C
(2) A మరియు C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) B మరియు C మాత్రమే

102. Which of the following statements is/are correct in relation to the disabilities specified in the Rights of Persons with Disabilities Act, 2016 ?

A. Dwarfism and cerebral palsy are part of physical disability under this Act.

B. Acid attack victims are considered as persons with disabilities under this Act.

Choose the correct answer :

(1) A only
(2) B only
(3) Both A and B
(4) Neither A nor B

వికలాంగుల హక్కుల చట్టం 2016 లో పేర్కొన్న వైకల్యాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఈ చట్టం ప్రకారం మరుగుజ్జుతనం మరియు మస్తిష్క పక్షవాతం (cerebral palsy) భౌతిక వైకల్యం (physical disability) లో భాగాలు.

B. ఈ చట్టం ప్రకారం యాసిడ్ దాడి బాధితులను వికలాంగులుగా పరిగణిస్తారు.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మాత్రమే
(2) B మాత్రమే
(3) A మరియు B రెండూ
(4) A మరియు B రెండూ కావు

103. A statement followed by three assumptions are given below. Identify which of them are implicit in the statement.

Statement :

In an appointment order from a company the following is mentioned :

"Your appointment in this job will be made regular after one year, if your performance appraisal by your supervisor is positive."

Assumptions :

I. The job will not be made permanent before one year.

II. The suitability of the candidate is not known at the time of appointment.

III. Temporary jobs need not require any performance appraisal.

Which of the assumptions are implicit in the statement ?

(1) All the three I, II and III are implicit

(2) None of the three are implicit

(3) Only II and III are implicit

(4) Only I and II are implicit

